**పవిత్ర మార్పు కలిగించు, దు అ ఆమోదించు ఈ రోజులను అల్లహ్ తాలా తన క్రుప తో మనకు అందించెను. ఈ రోజులలో ఇతు వైపు శ్రద్ధ వహించ వలసిన అవసరమున్నది. ఎవరెవరికి ఏ ఏ విషయము పై గర్వము యున్నదో లేదా మనలను వినయ విధేయతలో పెంచుతలో ఆటంకముగా యున్న లేదా మన సమాజములో మన వలన అశాంతి, పీడనమునకు కారణమమగు దానిని అల్లాహ్ తాల ఆస్థాములో మోకరిల్లుచు అతనితో సహాయమును యాచించు దూరము చేసుకొనుతకు క్రుషి చేయవలెను.**

---

ఖుత్బా జుమా సారాంశము హుజూరె అన్వర్ 26.06.2015.

తషహ్హుద్ త అవ్వుజ్ సూర ఫాతిహ్ పఠానాంతరం హుజూరె అన్వర్ ఇర్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించిరి. మన జమాఅత్ కేవలము మాటలకే పరిమితం కాకూడదు. ఇది అసలు ఉద్దేశము కాదు. ఆత్మ సవరణ, సంస్కరణ అనివార్యము. దీని కొరకే అల్లహ్ తాల నన్ను పంపెను. జమాఅత్ లో ఆచరణాత్మక మార్పు కలుగవలెన్ని వారు ఆశించిరి. మాటల వరకే పరిమితం కాకూడదని వారనిరి. అనగా కేవలము నోటితో మాట్లాడితే సరిపోదు. తమ లాభము చూసిన చోట తమ మాటను మార్చ కూడదు, తమ ప్రవర్తనల ప్రమాణమును కోల్పోకూడదు. తమ విశ్వాసము, అల్లహ్ తాలా మాటలను పాటించుచు, తమ ఆత్మ సంస్కరణ, దానిని సదా పవిత్రముగా యుంచుటను తమ జీవిత భాగము చేసుకొనుము. ఇది జరిగినప్పుదే మీరు బైఅత్ చేసిన హక్కు చెల్లించ బడును. ఈ ఉద్దేశము కొరకే అల్లహ్ తాలా వారిని పంపెను. వారి బై అత్ హక్కును చెల్లించుటకు అల్లాహ్ తాలా ఆదేశముల వైపు ద్రుష్టి కలిగి యుండుట, వాటిని పాటించుట ప్రతి అహ్మదీ కొరకు తప్పనిసరి. గుర్తుండవలెను. దుఆల ఆమోదమును మీరు చూడదలచినచో فَلۡيَسۡتَجِيۡبُوۡا لِىۡ అనగా నా ఆదేశములను ఆచరించుచు స్వీకరించుమని నేను గత ఖుత్బాలో చెప్పియుంటిని. అల్లహ్ తాలా ఆదేశములను స్వీకరించుట అనగా ఏమి ? మన పూర్తి శక్తులతో అల్లహ్ తాలా ఆదేశములను ఆచరించిటయే. తమ జీవితములను అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము గడుపుటయే. అల్లాహ్ తాలా ఆదేశములను మనము ఎంత వరకు మన జీవిత భాగములుగా చేసుకుంటున్నమో ఈ రమజాన్ ప్రత్యేక వాతావరణములో పరీశీలించు కోవలసిన అవసరమున్నది. ఇలా లేనిచో అల్లాహ్ తాలా ఆదేశములను స్వీకరించుచున్నామని అలుట మన నోటి ప్రకటనలే అగును. అల్లాహ్ తాలా పవిత్ర ఖురాన్లో అనన్య ఆదేశములను ఇచ్చినాడు. ఆయా ఆదెశములను ఎల్లప్పుడు గుర్తుంచు కోవలెను. తద్వార ఆత్మ సంస్కరణ వీపు మన ద్రుష్టి యుండును. అల్లాహ్ తాలా ఆదెశించిన పలు ఆదేశములను నేను ఇప్పుడు తెలిపెదను. ఇవి మన ఆత్మ పవిత్రతలో ముఖ్య పాత్ర పోషిండంతో

పాటు సమాజములో ప్రేమానురాగ, శాంతి వాతవరణమును స్థాపించును. అల్లాహ్ తాలా పవిత్ర కురాన్లో ఇట్లు నుడివెను.

وَعِبَادُ ٱلرَّحْمَٰنِ ٱلَّذِينَ يَمْشُونَ عَلَى ٱلْأَرْضِ هَوْنًا وَإِذَا خَاطَبَهُمُ
ٱلْجَٰهِلُونَ قَالُوا۟ سَلَٰمًا ﴿٦٣﴾

అనగా భూమి పై వినయ విధేయతతో నడుచు వారే దయామయుని దాసులు. మూర్ఖులు వారిని సంభోధించినప్పుడు (సమాధానముగా) శాంతి కలుగుగాక అని అందురు. (అల్ ఫుర్ఖాన్:64)

ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెచ్చిన, వారిని నమ్మిన అనుచరులు తమలో కల్పించుకొనిన సద్గుణములను ఎంతో క్లుప్తముగా తెలుపుచు గొప్ప సద్గుణముల, ఆధ్యాత్మిక విప్లవ బోధన ద్రుశ్యమును చిత్రీకరించిరి. ప్రపంచము అంధకారములో మునిగిన వేళ, షైతాన్ చేతిలో చిక్కి యుండెను. గర్వము, అహంకారము, అహంభావము, పీడనము, అశాంతి ప్రపంచమును వినాశన గొయ్యిలో పడవేసెను. అప్పుడు ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మానవునికి గొప్ప ప్రవర్తనల, వినయ విధేయతల పాఠము అందించుటయే కాక ఈ సూక్తికి ప్రత్యక్ష రూపమైన మానవులను కూడ శ్రుంటించిరి. నేడు కూడ ప్రపంచ పరిస్థితి అటులనే యున్నది. ఈ కాలములో కూడ అల్లాహ్ తాలా ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం  నిజమైన దాసున్ని పంపి ఇటువంటి దయామయుని దాసుల సంస్థను స్థపించుటకు నియమించెను. కనుక వారి సంస్థ వారనబడు ప్రతి ఒక్కరు ఈ ప్రమానమును తమ ముందుంచు కోవలెను. దయామయుని దాసుల గురించి అల్లాహ్ తాలా పవిత్ర ఖురాన్ లో يَمْشُونَ عَلَى ٱلْأَرْضِ هَوْنًا అని అనెను. అనగా భూమి పై వినయ విధేయతతో నడుచు వారే దయామయుని దాసులు.

రమజాన్ లో అల్లాహ్ తాలా మనకు ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వార ఈ శుభవార్థ నిచ్చెను. అనగా ఇందులో నరకపు ద్వారములు మూసివేయబడును, స్వర్గపు ద్వారములు తెరువబడును. అల్లాహ్ తాలా కూడ దాసుల సమీపమునకు చేరును. అల్లాహ్ తాలా ఎల్ల వేళల, ప్రతి చోట యున్నాడు. అల్లాహ్ తాలా క్రింది ఆకాశమునకు చేరుట అనగా సత్కార్యములకు అధిక ప్రతిఫలము నొసంగును, ప్రార్థనలను ఆమోదించునని అర్థము.  దయామయుని దాసుడగుటకు ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుని బైఅత్ చేసిన విశ్వాసమును ప్రకటించు నిజమైన ప్రతి ముస్లిం అయిన ప్రతి అహ్మదీ తనను పరిశీంచుకొంటు విధేయత చూపుచు గర్వమును అంతము చేయుచు తమ సమాజములో,తమ గ్రుహములో వివాదములను, పీడనములను అంతము చేయుచు సంధి, శాంతిని వ్యాపింప జేయవలెను. దీని గురించి ఆచరించి తమ ఆదర్శమును మన

ముందుంచినారు. వివిధ సందర్భములలో ఉపదేశములు కూడ చేసినారు. ఎవరు ఎవరిపై గర్వమును ప్రదర్శించ కుండా విధేయతను పాటించమని అల్లాహ్ నన్ను ఆదేశించెనని ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి.

ఒక సారి ఒక యూదుడు హజ్రత్ మూసా (అ) ఆధిక్యతను నిరూపించుటకు ప్రయత్నించెను. ఇప్పుడు ముహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం స్థాయి గొప్పదని ముస్లిం కటినముగా వ్యవహరించెను. దీని వలన నా మనోభావాలకు గాయమైందని ఆ యూదుడూ వచ్చి వారి సల్లల్లహు అలైహి వసల్లం వద్ద ఫిర్యాదు అయ్యెను. అప్పుడూ నాకు మూసా పై ఆధిక్యత ఇవ్వకూడదని సర్వ ప్రవక్తల నాయకులు అనిరి. సమాజములో శాంతి ఏర్పడుడకు గల గొప్ప ఆదర్శము ఇది. వారి వలన ప్రపంచ శాంతి నాశనమగుతున్నదని సంధి, శాంతి చక్రవర్తులైన వారిని ఆరోపించుచున్న ప్రజల కొరకు కూడ ఇదొక సమాధానము. వారి సల్లల్లాహు అలైహి వసల్లం పేరున హింస, దౌర్జన్య సంఘటనలకు పాల్పడుచున్న వారికి కూడ ఇదొక ఉదాహరణ, గుణ పాఠము. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ను నమ్మినామని ప్రకటించు మనము ఆచరణాత్మక ప్రపంచములో ఈ ఆరోపికుల ఆరోపణను ఖండించు కర్తవ్యము మనది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనలను ఉపదేశించుచు ఇట్లనిరి. నేను నా సంస్థకు ఉపదేశించునది ఏమనగా గర్వము నుండి దూరముండుము, ఎందుకనగా ఇది వైభవోపేతుడైన అల్లాహ్ ద్రుష్టిలో అతి హేయమైనది. తన సోదరుని మాటను శ్రద్ధతో వినదలచక ముఖము త్రిప్పుకొను వ్యక్తి కూడ గర్వమునకు పాల్పడెను. మీరు నాశనము కాకుండ ఉండుటకు, తమ కుటుంబ సమేతముగా మోక్షము పొందుటకు గర్వములోని ఏ భాగము మీలో ఉండకుండా చూసుకొనుము. అల్లాహ్ వైపు మోకరిల్లుము. మానవుడు ఒకనితో చేయగలిగినంత ప్రేమ మీరు అతనితో అనగా అల్లాహ్ తో చేయుము. మానవుడు ఒకనితొ భయపడగలనంత వరకు మీరు అతనితో అనగా అల్లాహ్ తో భయపడుము. పవిత్ర హ్రుద్యులగుము. బీరు కరుణించబడుటకు పవిత్ర సంకల్పము, నిరుపేద, బ్బైద, హానిరహితముగా అగుము. ఈ స్థిని మనలోని ప్రతి ఒక్కరు కలిగించు కోవలసిన అవసరమున్నది. ఈ రోజులలో ఈ ప్రయత్నముతో పాటు అన్ని రకాల గర్వమును అంతము చేసుకోవలసిన అవసరమున్నది. ఇణ్ణుకు ప్రాథన వైపు కూడ శ్రద్ధ వహించవలసిన అవసరమున్నది. కేవలము స్వంత కోరికలు, ఉద్దేశము యుండకూడదు. ఏదేని ఉద్దేశము యున్నప్పుడు అల్లాహ్ తాలా ఆస్థానములో హాజరైరి. నిస్వార్థముగా అతని ఆస్థానములో మోకరిల్లవలెను. దుష్ట కోరికలను ప్రవేశ పెట్టకూడదు. నిస్వార్థముగా అతని వైపు మోకరిల్లవలెను. ఈ విధముగా మోకరిల్లిన వారికి ఎటువంటి బాధ కలుగదు. ప్రతి కష్టము నుండి అతనికి ఏదో పరిష్కారము లభించును. అందుకే అతడిట్లు నుడివెను. وَمَنْ يَتَّقِ اللَّهَ يَجْعَلْ لَهُ مَخْرَجًا(2)وَيَرْزُقْهُ مِنْ حَيْثُ لَا يَحْتَسِبُ ఇక్కడ ఆహారమనగా కేవలము

అన్నపానీయాలు మాత్రమే కాదు. గౌరవము, విద్య మొదలగు ప్రతి విషయము గలదు. మానవునికి అవసరమైన ప్రతిది ఇందులో గలదు. అల్లాహ్ తాలాతో ఇసుమంత సంబంధమున్న వారు కూడ ఎన్నడు వ్రుధా చేయబడరు.

పవిత్ర మార్పు కలిగించు, దు అ ఆమోదించు ఈ రోజులను అల్లహ్ తాలా తన క్రుప తో మనకు అందించెను. ఈ రోజులలో ఇతు వైపు శ్రద్ధ వహించ వలసిన అవసరమున్నది. ఎవరెవరికి ఏ ఏ విషయము పై గర్వము యున్నదో లేదా మనలను వినయ విధేయతలో పెంచుతలో ఆటంకముగా యున్న లేదా మన సమాజములో మన వలన అశాంతి, పీడనమునకు కారణమమగు దానిని అల్లాహ్ తాల ఆస్థాములో మోకరిల్లుచు అతనితో సహాయమును యాచించు దూరము చేసుకొనుతకు క్రుషి చేయవలెను. తద్వార మన ఉనికి శాంతి వ్యాపింప జేయు ఉనికి అగును, అశాంతి, పీడనమునకు కారణము కాదు. హక్కులని చెల్లించు, శాంతిని విస్తృతముగా వ్యాపింపజేయు, గర్వము నుండి దూరముండూట గురించి అల్లాహ్ తాలా మరో చోట ఇట్లు నుడివెను. وَاعْبُدُوا اللَّهَ وَلَا تُشْرِكُوا بِهِ شَيْئًا وَبِالْوَالِدَيْنِ إِحْسَانًا وَبِذِي الْقُرْبَى وَالْيَتَامَى وَالْمَسَاكِينِ وَالْجَارِ ذِي الْقُرْبَى وَالْجَارِ الْجُنُبِ وَالصَّاحِبِ بِالْجَنْبِ وَابْنِ السَّبِيلِ وَمَا مَلَكَتْ أَيْمَانُكُمْ إِنَّ اللَّهَ لَا يُحِبُّ مَنْ كَانَ مُخْتَالًا فَخُورًا

అల్లాహ్ ను ఆరాధింపుము. అతనితో ఏ దానిని చేర్చకుము. తల్లిదండ్రుల పట్లను, బంధు మిత్రుల పట్లను, అనాథల పట్లను, పేదల పట్లను, బంధువులైన పొరుగు వారి పట్లను, మీ సహవాసమందున్న వారి పట్లను, బాట సారుల పట్లను, మీ అధీనమున ఉన్న వారి పట్లను మిక్కిలి దయతో ప్రవర్తింపుము, నిశ్చయముగా అల్లాహ్ గర్వితుని, దాంబికునిని ప్రేమించడు. (అన్నిసా:36)

అల్లాహ్ తాలా మన ప్రార్ధనలతో పాటు ఇతర మానవుల హక్కులను కూడ చెల్లించు అనుగ్రహము కలిగించు గాక. మనము నిజమైన రీతిలో దయామయ్ను దాసులు కాగలము గాక. ఈ రమజాన్లో మనము అల్లాహ్ తాలా సామిప్యమును గతము కంటె అధికముగా పొందువారమగుదుము గాక. అనంతరం శాశ్వత జీవిత భాగము చేసుకొనుదుము గాక.

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ ఖాదియాన్ లో 4 జూన్ 2015 తేదీన మ్రుతి చెందిన గౌ!! హిదాయత్ బీబి భర్థ గౌ!! ముహమ్మద్ అహ్మద్ గారు కాల అఫ్షాన దర్వేశ్, రబ్వా లో 18 మే 2015 తేదీన 98 సన్వత్సరముల వయసులో మ్రుతి చెందిన జీవితాంకితులైన మౌల్వీ ముహమ్మద్ అహ్మద్ సాఖిబ్ మాజీ జామీఅ అహ్మదియ్య ఉపాధ్యాయులు గార్ల సద్గుణములను, సేవలను ప్రస్థావించుచు ఇద్దరి పరోక్ష అంత్య క్రియ ప్రార్ధన చదివింతునని ప్రకటించిరి. అవారి క్షమాపణ, ఉన్నత అంతస్థుల కొరకు ప్రార్ధన చేసిరి. ******